తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం,13. 04. 2024
పేజీలు : 08





# మంత్రి పొన్నంపై అసత్య ఆరోపణలు సరికాదు

**అవాకులు, చావాకులు పేలితే కరీంనగర్ గడ్డపై అడుగు పెట్టలేరు**

**జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి శుక్రవారం కరీంనగర్ ప్రెస్ భవన్‌లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... 48,000 కోట్లు పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లించిన నియోజకవర్గ ప్రజలకు కేంద్ర నిధులతో యంపి గా బండి సంజయ్ చేసింది ఏమిటి అని ప్రశ్నించారు.టివి యాంకర్ గా సమాజానికి పరిచ యమైన రాణీ రుద్రమ కు రాజకీయాలపై అవగాహన లేదు.మంత్రి పొన్నం ప్రభాకర్ రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం లాంటిదని యంపి గా పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధిపై నియోజకవర్గంలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై ఆయన పోరాటం గురించి నాటి ప్రతిపక్ష నేతలు సైతం కొనియాడిన సందర్భాలు ఉన్నాయన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.పార్లమెంటు నియోజకవర్గంలోని హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలుపొందడం పొన్నం పనితనానికి నిదర్శనం.పార్టీలతో

మిగతా 2లో..

# టూరిస్ట్ అభ్యర్థిని కాదు

**స్థానిక సేవకుడిని..కార్మిక కుటుంబానికి చెందిన నేతను**

**ఆదరించి అభిమానిస్తే ప్రజల కష్టాల్లో సేవకుడినవుతా**



**సుల్తానాబాద్(జనంసాక్షి) :** పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తానుజి టూరిస్ట్ అభ్యర్థిని కాదని



స్థానిక ప్రజల సేవకుడిని అని పెద్దపల్లి ఎంపీబీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్లను కలిసి ఓటును అభ్యర్థించారు అంతేకాకుండా స్థానికంగా వున్న వ్యాపార సముదాయాలను కలియ తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయా లని అభ్యర్థించారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి తనను భారాస అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ఎంపీ అభ్యర్థిగా అవకాశాన్ని కల్పించారని గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు అనేక సేవలందించానని ఈ ప్రాంత కుమ్మరి కుంట వాసుడనని

మిగతా 2లో..

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**గోదావరిఖని, ఏప్రిల్ 12, (జనంసాక్షి) :** యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దానివలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి

మిగతా 2లో..

# రేషన్ దుకాణాలపై పౌరసరఫరాల అధికారుల దాడులు

**జమ్మికుంట(జనంసాక్షి):** జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల ఆధ్వం ౯ంలో పట్టణంలోని పలు రేషన్ దుకాణాలపై దాడులు నిర్వహించగా రెండు షాపులలో ఉన్న నిల్వలకంటే వ్యత్యాసంగా నమోదు కాగా 1, షాప్ నెంబర్ 2033203 రేవెల్లి సుప్రియ షాపులో 10. 20 కిలోలు రేషన్ బియ్యం అదనంగా ఉండగా , 2, షాప్ నెంబర్ 2033204 అయితే దయాకర్ షాపులో 7.57 కిలోలు తక్కువ ఉన్నట్టుగా గుర్తించి వారిరువురూపై కేసు నమోదు చేసి వారి షాపులను ఇతర డీలర్లకు బాధ్యతలు అప్పగించామన్నారు. ఇట్టి దాడిలో టీ వసంతరావు డి టి సి ఎస్ హుజురాబాద్, సురేందర్ డిటిసిఎస్ కరీంనగర్, వేణుగోపాల్ డి టి సి ఎస్ తిమ్మాపూర్, ఉష డిటిసిఎస్ గంగాధర , పి శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ తిమ్మాపూర్ ,కమలేశ్వర్ ఇన్స్పెక్టర్ కరీంనగర్, వినోద్ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.



# బూత్ విజయ సంకల్ప అభియాన్ విజయవంతం చేయండి

**బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో 400 స్థానాలు గెలుపే లక్ష్యంగా బిజెపి జాతీయ నాయకత్వం పనిచేస్తుందని అందులో భాగంగా ప్రతి పార్లమెంటు పరిధిలో బూత్ విజయ సం కల్ప అభియాన్ కార్యక్రమం చేపడుతున్నందున శనివారం రోజున కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్లో ఉదయం 9:30 ని గంటలకు జరిగే ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పిలుపునిచ్చారు.



శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... బూత్ విజయ సంకల్ప అభియాన్ కార్యక్రమానికి సంబంధించి పోలింగ్ బూత్ బాధ్యులందరూ ఇట్టి కచ్చితంగా పాల్గొనాలన్నారు. జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉం చుకొని చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి నేషనల్ (ఆర్గనైజింగ్ )జనరల్ సెక్రెటరీ శివ ప్రకాష్ జి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు.



# వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కలిసిన షేక్ ఫిరోజ్ పాషా

**కొనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండల ముస్లిం సోదరులు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు బోర్డు చైర్మన్ "అజ్మ తుల్లా హుస్సేన్"ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా గంభీరావుపేట మండల కేంద్రంలోని తన నివాసంలో కలిసి సన్మానించి రంజాన్ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. అజ్మ తుల్లా హుస్సేన్ మాట్లాడుతూ భవిష్యత్తులో ముస్లిం సోదరులకు అండగా ఉంటూవారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని, ముస్లిం సోదరులు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడుతానని తెలిపారు. ఆజ్మతుల్ల హుస్సేన్ గారిని కలిసిన వారిలో కోనరావుపేట మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రషీద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రియాజ్ మహమ్మద్ అలీమ్ తదితరులు ఉన్నారు.

# విస్మయం కలిగిస్తున్న అధికారుల తీరు

**ప్రజాపాలన ఆన్‌లైన్ కోసం యువత నియమించి వారికి డబ్బులు ఇవ్వని వైనం అధికారులను సంప్రదిస్తే నిర్లక్ష్యంగా సమాధానం**




**కోనరావుపేట(జనంసాక్షి):** కొనరావుపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆఫీసులో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ చేయడానికి కార్యాలయ సిబ్బంది సరిపోకపోవడంతో బయటి నుంచి యువతను పేపర్‌కు రూ.8 చొప్పున ఇస్తామని చెప్పి గత ఎంపీడీవో రామకృష్ణ నియమించారు. దాంతో వారు గత వారంరోజులుగా పనిచేశారు. అనంతర కొత్త ఎంపీడీవో వచ్చాడు. దరఖాస్తులకు సంబంధించి ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోవడంతో నూతన ఎంపిడిఓ దగ్గరికి అడగగా తాను కొత్తగా వచ్చానని ఈ విషయంలో తానేమీ చేయలేనని తేల్చిచెప్పడంతో వారు అవాక్కయ్యారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి తమకు రావాల్సిన చెల్లింపులు చేయాలని వారు కోరుతున్నారు

# తాటికొండ సుదర్శనం స్మారక చలివేంద్రం

**కమాన్‌పూర్(జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో స్వర్గీయ తాటికొండ సుదర్శనం స్మారక చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని స్థానిక ఛత్రపతి శివాజీ యువసేనవారు నిర్వహిస్తున్నారు. కమాన్ పూర్ లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మేనేజర్ బి.వెంకటేశ్వర్లు చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభమైంది. వేసవిలో బ్యాంకు పని మీద వచ్చేవారితో పాటు.. మెయిన్ రోడ్డు గుండా వెళ్లే వందలాది మంది బాటసారులకు, వాహనదారులకు ఈ చలివేంద్రం ప్రతి వేసవిలోనూ ఎంతో ఉపయోగపడుతుందని.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. ఈ చలివేంద్రంలో ప్రతి రోజూ మధ్యాహ్నం అంబలి పంపిణి చేస్తారని, ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. తాటికొండ సుదర్శనంగారు 2019, ఫిబ్రవరి 14న పరమపదించారు. ఆయన జ్ఞాపకార్థం కుమారులు రమేశ్ బాబు, నాగభూషణాచారి, వీరాచారి పూనుకొని ప్రతి వేసవిలోనూ ప్రజలకు చల్లని మంచినీళ్లు అందించాలన్న ఉద్దేశంతో ఫ్రిజ్ ను సమకూర్చారు. వారి కార్యక్రమానికి కొనసాగింపుగా గ్రామంలోని ఛత్రపతి శివాజీ యువసేనవారు చలివేంద్రం నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. శివాజీ యువసేన వారు మరో అడుగు ముందుకేసి



మంచినీటి నిర్వహణతో పాటు అంబలి, మజ్జిగ పంపిణీ కూడా చేస్తుండడంతో గ్రామ ప్రజలు, మండల ప్రజలు వారి సేవానిరతిని కొనియాడుతున్నారు. చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు జంగపెల్లి సతీశ్, ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్, మేడగోని విజయ్, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్, ఛత్రపతి యువసేన నాయకులు మల్యాల శేఖర్, నరేశ్, జంగపెల్లి రవి, గోపు పర్వతాలు, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్న యువసేన నిర్వాహకులను స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు అభినందించారు.

# డీజే ఆపరేటర్లకు,ఓనర్లకు కౌన్సిలింగ్

**- తప్పుచేస్తే శిక్ష తప్పదు:'ఖని' ఏసీపీ రమేష్ ..**

గోదావరిఖని, ఏప్రిల్ 12, (జనంసాక్షి) :
గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో పరిధి నుంచి డీజే ఓనర్లను..ఆపరేటర్లను పిలిపించి గోదావరిఖని వన్‌టౌన్ పీఎస్ సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఏసీపీ గోదావరిఖని ఎం.రమేష్ మాట్లాడుతూ డీజే ఓనర్లు ఏదైనా కార్యక్రమం కానీ ఫంక్షన్ గాని డీజే పెట్టాలనుకుంటే ముందస్తుగా అనుమతి తప్పనిసరి తీసుకోవాలి. డీజే అనుమతి తీసుకున్నవారు రాత్రి 10 గంటల లోపు అట్టి కార్యక్రమం ముగించాలి. డీజే నడుపు సమయంలో దాని ఆపరేటర్లు అట్టి శబ్దాన్ని 60 నుండి 80 డిసిబుల్స్ మధ్యలో పెట్టుకోవాలి. కానీ డీజే నడుపు సమయంలో దాని యొక్క ఆపరేటర్లు అట్టి శబ్దాన్ని 130 నుండి 150 డిసిబుల్స్ మధ్యలో పెట్టుకుంటున్నారు. అంత శబ్దం పెట్టడం వలన వృద్ధులకు మరియు చిన్నారులకు అనారోగ్య సమస్యలు తలెత్తుచున్నాయి. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం కూడా ఉంటుంది చెవుడు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. ఇకమీదట గోదావరిఖని 1 టౌన్ పరిధిలో మరియు గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా డీజే అనుమతి తీసుకొని నడుపుచున్నవారు శబ్దం



విపరీతంగా పెట్టకుండా తగిన మోతాదులో శబ్దం పెట్టుచూ కార్యక్రమం నిర్వహించుకొని ప్రశాంతంగా ముగించాలి. డీజే ఓనర్లు గాని ఆపరేటర్లు గాని వారి వారి ఇష్టానుసారం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడుచు డీజే లు సీజ్ చేయబడుతుంది అని ఎసిపి హెచ్చరిక చేసినాడు. డీజే ఓనర్లు గాని ఆపరేటర్స్ గాని అందరూ ఒకే సమయపాలన పాటిస్తూ ఎవరైనా ఫంక్షన్లకు పిలిచిన, కార్యక్రమాలకు పిలిచిన ఒకే విధమైన సమయపాలన, శబ్ద పరిధిని ఉపయోగించాలని సూచించినారు. ఇట్టి సూచనలు అందరూ పాటించాలని ఎవరైనా అతిక్రమించినట్లయితే వారు ఎంతటి వారైనా శిక్షారులవుతారని హెచ్చరించినారు. కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.రవీందర్, రామగుండం, మంథని సర్కిళ్ల ఇన్‌స్పెక్టర్స్ అజయ్, వెంకట్ గోదావరిఖని డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల నాయకులు

**వీర్నపల్లి, ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
వీర్నపల్లి మండలానికి చెందిన నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి అధ్వర్యంలో వీర్నపల్లి మండలంకు చెందిన ఉమ్మడి మండల ముదిరాజ్ అధ్యక్షులు జజ్జర నాగరాజ్, మద్దిమల్ల మాజి ఎంపిటిసి గుగులోతు లచ్చిరాం, ముదిరాజ్ జిల్లా నాయకులు ఉత్తం అంజయ్య, మండల నాయకులు శ్రీనివాస్, బి అర్ ఎస్ పార్టి ని విడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరిచిన విధానం , కులాల వారిగా కార్పొరేషన్ లు కేటాయించి గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సబ్బండ వర్గాలకు పూర్తీ న్యాయం చేస్తుందన్నారు. అన్నీ రంగాల్లో అభివృద్ధికీ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు బొంగు తిరుపతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రకాష్, కాంతయ్య, రవీందర్, శ్రీనివాస్,తిరుపతి, గజన్ లాల్,తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి బండి పరామర్శ



బోయిన్ పల్లి ఏప్రిల్ 12 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి తండ్రి ఉదారీ శంకరయ్య గత ఏడు రోజుల క్రితం మృతి చెందగా శుక్రవారం రోజున కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాం, రెడ్డవేని రాజు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుంకపాక ప్రభు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరమ్మతుల్లో భాగంగా నేడు కరెంటు నిలిపివేత

**ఇంజనీర్ బొమ్మ ఆంజనేయులు గౌడ్.**

సైదాపూర్(జనంసాక్షి)ఏప్రిల్ 12:- మండలంలోని ఆకునూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సైదాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు విద్యుత్ మరమ్మతులో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇంజనీర్ బొమ్మ ఆంజనేయులు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆకునూర్,సైదాపూర్ సబ్ స్టేషన్ల పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.



## పొన్నంపై లేనిపోని ఆరోపణలు సరికాదు

సంబంధం లేకుండా పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన వారు యంపి నిధులతో చేసిన అభివృద్ధిని బండి సంజయ్ చేశారు తప్ప , గతంలో బిజెపి స్టేట్ చీఫ్ గా, కరీంనగర్ యంపి గా కేంద్ర నిధులతో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపించాలన్నారు. యంపి గా వేములవాడ రాజన్న దేవాలయానికి, కొండగట్టు అంజన్న ఆలయాల అభివృద్ధి కోసం బండి ఎన్ని నిధులు తెచ్చారో రాణీ రుద్రమ తెలుసుకోవాలన్నారు. అభ్యర్థి ఎవరైనా కరీంనగర్ లో ఎగుర వేసేది కాంగ్రెస్ జెండానే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవాకులు చెవాకులు పేలితే ఈ గడ్డపై అడుగు పెట్టలేరన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 14న కరీంనగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడతమని ఈ నిరసన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి రాజిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్. కె. సిరాజ్ హుస్సేన్, కాంగ్రెస్ నేతలు సిరికొండ శివప్రసాద్, కనక రెడ్డి, హైమద్ అలి, చింతల ఎల్లా రెడ్డి, జూపాక సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బి ఇన్‌స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టూరిస్ట్ అభ్యర్థిని కాదు..

ఉద్యోగరీత్యా గోదావరిఖనిలో పుట్టి పెరిగానని ఇక్కడి సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని గతంలో మంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఈశ్వర్ తెలిపారు. ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు,మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు,సింగిల్ విండో చైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, సింగిల్ విండో చైర్మన్ సుద్దాల గడ్డంమహిపాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దేవర నేనిమోహన్ రావు ,మహిళా నాయకురాలు దాసరి ఉష,మాజీ రైతు జిల్లా కో ఆర్డినేటర్ కాసర్ల అనంతరెడ్డి,మాజీ జెడ్పిటిసి ఐల రమేష్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, యూత్ అధ్యక్షులు గుడుగుల సతీష్,సీనియర్ నాయకులు సూర శ్యామ్, తిప్పారపు దయాకర్,మొల్గురి అంజయ్యగౌడ్,దీకొండ భూమేష్ ,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మైలారం నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఫక్కీర్ యాదవ్, కొయ్యడ అరుణ్,అన్నేడి మహిపాల్ రెడ్డి కౌన్సిలర్ లు గుర్రాల శ్రీనివాస్, హనుమాల అరుణ బాబు రావు, కూకట్ల గోపి, రెవెల్లి తిరుపతి, గొట్టం మహేష్,పసేడ్ల సంపత్,సీనియర్ నాయకులు బోయిని ముత్యాలు, గెల్లు శ్రీనివాస్, అమ్ముల భూమయ్య,సర్వర్, సురేందర్ రెడ్డి, వహీద్,పెగడ పర్శరాములు,రఫీక్, కనవేన సతీష్,బండి సంపత్, నిశాంత్ రెడ్డి, రాంచంద్రారెడ్డి ,గెల్లు మహేందర్,నరేందర్, విజయ్, బైరగోని ప్రభాకర్, ఎల్లారావు, ఏకశీల శ్రీనివాస్, గందే మల్లిఖార్జున్, రాజేందర్, ఎంపీటీసీ శీలం శంకర్,మాజీ సర్పంచ్ లు మోరపల్లి మోహన్ రెడ్డి, కల్వలశ్రావణ్, ఇరుగు రాలతిరుపతి,వెంకటేష్, నాయకులు గట్టు శ్రీనివాస్,ఒజ్జ శ్రీనివాస్, అంజయ్య,ఎరుకొండ రమేష్, తిరుపతిలతోపాటు బారాస శ్రేణులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కలిసిన నాయకులు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 12, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మం డలంలోని కాంగ్రెస్ నాయకుడు, ముస్లీం కమిటి నాయకులు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఎన్నికై మొదటిసారిగా గంబీరావుపేట మండల కేంద్రానికి రావడంతో శుక్రవారం కలిసి శుభాకం క్షలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సాహేబ్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, ముష్టం దత్తాద్రి గౌడ్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్‌లు శాలువతో సత్కరించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు బండారి బాల్‌రెడ్డి, పాతూరి భూపాల్‌రెడ్డి, కిరణ్, శ్రావణ్, ఎల్లారెడ్డిపేట ముస్లీం కమిటి నాయకులు జహంగీర్, లాల్ మహ్మద్, రఫీక్, బొప్పాపూర్ నాయకులు ఇర్ఫాన్, అస్లాం తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు.

# కేశనపల్లిలో ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

## ఎస్ఐకి తృటి తప్పిన పెను ప్రమాదం ప్రమాదం



**ముత్తారం (జనంసాక్షి )**ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామం వద్ద ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో అటుగా పోలీసు బొలేరో వాహనంలో వెళ్తున్న ఎస్ఐ ఎ.మధుసూద న్ రావుకు తృటిలో ప్రమాదం తప్పింది. ఎపి 15 టిఎ 3248 నెంబర్ గల ట్రాక్టర్ సిమెంట్, ఇనుప రాడ్ల లోడ్తో రామగిరి మండలంలోని బేగంపేట గ్రామం నుంచి ముత్తారం మండల కేంద్రానికి వస్తుండగా, కేశనపల్లి మూలమలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఇదే క్రమంలో ముత్తారం నుండి గోదావరిఖనికి రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి పాల్గొనేందుకు ముత్తారం ఎస్ఐ ఎ. మధుసూదన్ రావు పోలీస్ బొలేరో వాహనం వెళ్తుండగా పక్కనే ఈ ట్రాక్టర్ బోల్తా పడటం ట్రా క్టర్లో ఇనుప రాడ్లో పోలీస్ బొలేరో వాహనంకు తాకి బొలేరో వాహనం అద్దాల పగిలిపోయాయి ఈ సంఘటన నుంచి ఎస్ఐ ఎ. మధుసూదన్ తృటి తప్పించుకున్నారు.

# వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### పిఎ సి.ఎస్ సీఈఓ చెల్మల మల్లారెడ్డి



**సైదాపూర్(జనంసాక్షి )ఏప్రిల్ 12:-** మండలంలోని వెన్నంపల్లి పిఎసిఎస్ పరిధిలోని వెన్నం పల్లి,ఆరేపల్లి,లస్మన్నపల్లి, సోమారం, ఎక్లాస్పూర్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సిఈఓ మల్లారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర ఉంటుందని దళారులకు ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డం అబ్బయ్య సెంటర్ ఇన్చార్జీలు మహేష్,అనిల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, పెరుమాండ్ల రాజబాబు,కార్తీక్ రెడ్డి,సిబ్బంది ,వెంకటస్వామి ,రమేష్, కాశపాక శ్రీనివాస్, కొమురెల్లి,బిరయ్య, సారయ్య,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కళలకు ప్రాణం పోసిన కానూరు జీవితం ఆదర్శం

### అరుణోదయ జిల్లా కమిటీ సభ్యులు దాల్మల్కి పోశెట్టి



**బోధన్, మార్చి 12 ( జనంసాక్షి )** : ప్రజా కళలకు ప్రాణం పోసిన కానూరు వెంకటేశ్వ రరావు జీవితం కళాకారులకు ఆదర్శప్రాయమని అరుణోదయ జిల్లా కమిటీ సభ్యులు దాల్మల్కి పోశెట్టి అన్నారు. బోధన్ పట్టణంలో అరుణోదయ ఆధ్వర్యంలో 12 ఏప్రిల్ 2024న కానూరి స్మారక దినాన్ని పునస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సామాజిక మార్పులో కళాకారుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. జీవితా ంతం ప్రజా కళాకారుడిగా ఉండడం కత్తి మీది సాము లాంటిదని ఆయన తెలిపారు. అరుణో దయ వ్యవస్థాపకులు కానూరి స్ఫూర్తిని ఎదనిండా నింపుకొని ఈఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అశోక్, సాయిలు, శ్రీనివాస్, లక్ష్మణ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పొలం బాట పట్టడం విడ్డూరంగా ఉంది

## సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 12, (జనంసాక్షి) :** రైతులను పది సంవత్సరాలు అధికారంలో ఉండి పట్టించుకోని కెసిఆర్ పొలం బాట పట్టడం విడ్డూరంగా ఉందని సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఇద్దరు మాజీ సర్పంచ్‌లతో పాటు మున్నూరు శ్వేత కాపు సంఘంతో పాటు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్నూరు శ్వేత కాపు సంఘం అధ్యక్షుడు మేగి దేవయ్యతో పాటు దుమాల మాజీ సర్పంచ్ కదిరే వెంకట శ్రీనివాస్ గౌడ్, రాగట్లపల్లి మాజీ సర్పంచ్ దాసరి మహేందర్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాల నుండి ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అక్రమాలకు పాల్పడిందన్నారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ అయిందని హైదరాబాద్‌లో కమీషర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుండి నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం పొలం బాట పట్టడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పొలాలు పట్టుకొని తిరుగడం చేతకానితనంగా భావిస్తున్నామన్నారు. వడగండ్ల వాన వలన నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేల రూపాయలు నష్టపరిహారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బిఆర్ఎస్ నాయకులు ఇంకా విమర్శించడం అవివేకానికి నిదర్శనం అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ సత్తా చాటుతుందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తన ఎమ్మెల్యే ఎన్నిక కోసం డబ్బులు పంచనని, మందు పంచనని శపథం చేయగా ఫోన్ టాపింగ్‌లో సాక్షాత్తు ఇంటెలిజెన్స్ అధికారి పోలీస్ వాహనాలలో డబ్బులు సరఫరా చేశామని ఒప్పుకోవడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెన్ని బాబు, గంట బుచ్చాగౌడ్, అనవేని రవి, సుధాకర్‌గౌడ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి దేవయ్య, మల్లేశం, బండారి బాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

# రాకాసేపేట్ మున్నూరుకాపు భవనం ప్రారంభం



**బోధన్, మార్చి 12 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ మున్నూరు కాపు తర్ప సంఘం నూతన భవనంను గురువారం సంఘం ప్రతినిధులు ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాల కిందట భూమి పూజ చేసి పనులు ప్రారంభించి నేడు పనులు పూర్తిచేసుకుని కుల సంఘ సభ్యులు 67 కుటుంబాల నుంచి సమిష్టిగా అందరం కలిసి ప్రారంభించారు. దీనికి ప్రతి కుటుంబం నుంచి డబ్బులు జమ చేసి నిర్మించుకోవడం జరిగింది. గత నాలుగు నెలల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ గత ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది వారికి కుల సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారం కూడా అవసరం ఉందని ఈ సందర్భంగా కుల సంఘం సభ్యులు అభిప్రాయం పడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాకాసిపేట్ కుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి ఏషాల రవి. ఏషాల. చిన్న పోశెట్టి. ఎర్రం పెద్ద లక్ష్మణ్. మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ పిసిసి ప్రతినిధి గంగ శంకర్ సిపిఐఎం పార్టీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యదర్శి ఏశాల గంగాధర్. ఉజ్మీర్ గల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు ఉజ్మీర్ సాయిలు రుద్రూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు బండారి ముత్తయ్య క మల గంగాధర్ కమ్మ సంఘం నాయకులు మందవ శ్రీనివాస్. కమ్మరాజు గాదిప్రవీణ్ ఏషాల చంద్రశేఖర్ యేలశాల రాజు ఏశాల రత్నాకర్ సునీల్ దేఖం సాయిలు దియాకం గంగాధర్ లోలపు ఓ డ్డెన్న. తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**మల్లాపూర్:ఏప్రిల్12, (జనం సాక్షి)**మం డలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకుడు దొడె గంగ నరసయ్య శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి నర్సింగారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఆయనతోపాటు అతని అనుచరులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జువాడి నర్సింగారావు, రెడ్డి,వాకిటి భూమారెడ్డి, అల్లూరి మహేష్ రెడ్డి,బొల్లం రఘువర్ధన్, బొల్లం పవన్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య



**ముత్తారం (జనంసాక్షి )**వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన గురుగుల రాజమ్మ (93 ) అనే వృద్ధురాలు గ్రామంలోని బావిలో దూకి గురువారం రోజున ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కూతురు ఉత్తే జుల బొందమ్మ ముత్తారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. వృద్ధాప్యం వద్ద గురుగుల రాజమ్మ ఆమె కూతురు ఓడేడు గ్రామనికి చెందిన ఉజ్జెత్తుల బొందమ్మతో ఉంటుంది. తన తల్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యం కారణాలు, వృద్ధాప్యంతో బాధ పడుతూ ఉండేదని తెలిపారు. తాను తమ ఇంటి పక్కన ఉన్న ఇంటికి వెళ్లి వచ్చి చూసే సరకి తన తల్లి కనపించలేదని ఇంటి వెనుకాల మండ లింగయ్యకు చెందిన బావి దగ్గర తన తల్లి పట్టుకొని నడిచే కట్టె కనిపిచిందని, తా ను బావి వద్దకు వెళ్లి చూసే సరికి తన తల్లి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని, తల్లి మరణంపై ఎలాం టి అనుమానం లేదని బొందమ్మ ముత్తారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నవెదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

# ముస్తాబాద్ వాటర్ సప్లై కార్మికులకు జీతాలు కరువు



**ముస్తాబాద్ ఏప్రిల్ 12 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలోని 22 గ్రామాలలో 40 మంది వాటర్ సప్లై కార్మికులగా ప్రతి గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి, పంప్ ఆపరేటర్లు , చాలీచాలని జీతాలతో కాలం ఎలా తీస్తున్నామని వాటర్ పంపు ఆపరేటర్లు మండల సంఘం అధ్యక్షులు కొండగారి పోషరాములు అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, మేము పనిచేయబట్టి 30 సంవత్సరాలు అవుతున్న, చాలీచాలని జీతాలతో కాలం విలవిస్తున్నాం, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉపాధి పని కార్మికుల వేతనం 9,500 నుండి కూడా గ్రామపంచాయతీలో పని చేసె, కార్మికులను కలుపుకొని ఒక్కొక్కరికి మూడు వేల చొప్పున ఇస్తున్నటువంటి వైనం, ఇదేంటి అని ప్రశ్నిస్తే పంచాయతీ కార్యదర్శులు మీ ఇష్టముంటే ఉండండి లేకపోతే వెళ్లిపొమ్మని ఉక్కుము జారీ చేయడం జరుగుతుంది, ఇప్పుడు మేము మధ్యలో ఎటు వెళ్లిపోవాలని ఆవేదన చెందుతూ కోమిలి కొమ్ములు చస్తూ కుటుంబాన్ని పోషించుకోలేక కడుపునిండా అన్నం తినలేక కాలం విలవిస్తున్నాం, ఇప్పటికైనా నూతన ప్రభుత్వం మాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 25 వేల జీతాన్ని మాకు అధికారకంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో, మండల పంప్ ఆపరేటర్ల అధ్యక్షులు కొండగారి పోషరాములు, ఉపాధ్యక్షులు పిల్లి రాజు ,ప్రధాన కార్యదర్శులు అబ్ర మేణి లక్ష్మణ్ రాజు ఆరిఫ్, నర్సయ్య ,పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వదిలేసారు తప్ప కొనుగోలు చేపట్టడం లేదని, వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచెర్ల గ్రామం లోని వద్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వద్లు కొనుగోలు కు సిద్ధంగా ఉన్న, అధికారులు చలనం లేకుండా ఉన్నారని, గన్ని సంచులు, సుత్లిల్ తాడు లేవని అధికారులు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. డబ్బులు కేంద్రం ఇస్తున్న జిల్లా వ్యాప్తంగా కొనుగోలు పక్రియ పూర్తి స్థాయిలో జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అనేకమైన హామీలు ఇచ్చిందని రైతులకు పండించిన పంటకు బోనసు ఇస్తాం అని, రైతు బీమా కౌలు రైతులకు కూడా ఇస్తామని అన్నారు...ఇప్పటి వరకు రైతులని ఆదుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున బిజెపి పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిన ఇవ్వలేదని, ఇప్పటికైనా అధికారులు రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు చేపట్టాలని మిల్లార్ల కు దళర్ల కు మేలు చేయకుండా, రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్, దొంతుల సురేష్ , రేండ్ల కుమార్ స్వామి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో మూడు పువ్వులు ఆరు కాయలుగా సెకండ్ క్వాలిటీ వ్యాపారాలు

## అమ్యామ్యాలకు అలవాటు పడి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు

## సిపిఎం పార్టీ జూన్ కమిటీ సభ్యులు చెల్పూరి రాములు



**జమ్మికుంట, ఏప్రిల్ 12 ( జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు చేల్పూరి రాములు మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ పాలనలో చిన్నచిన్న వ్యాపారలతో మొదలై ఎగుమతులు ,దిగుమ తులతో దేశ సంపదను దోసుకు పోయారు అన్నారు. అదేవిధంగా ఈనాడు మార్వాడిస్, చాయ్, సమోసా, జిలేబి తో, చిన్న చిన్న వ్యాపారలతో మొదలై, నేడు దేశాన్ని శాసించే స్థాయికి ఎదుగుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏ పట్టణానికి పోయిన, ఏ పల్లెటూరుకుపోయిన గాని మార్వాడి వ్యాపారంలు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నా యన్నారు. ఈరోజున వినాయక, విగ్రహాలతో మొదలు పెడితే హనుమాన్, దుర్గామాత, విగ్రహాల ఊరేగింపులతో, నేడు చాయ్ అమ్ముడు కాడి నుండి మొదలుకొని బడా షాపింగ్ మాల్స్, సెకండ్ క్వాలిటీ సరుకులతో కిరణం షాపులు, టెక్స్ టైల్స్ బట్టల షాపులు, ప్లైవుడ్ షాపులు, ఎలక్ట్రికల్ షాపులు, సూపర్ మార్కెట్లు, మొబైల్ షాప్, బంగారం షాపులు, బోల్ల వీరి వల్ల స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకి ఉపాధి దొరక బ్రతకడానికి కష్టంగా ఉంది అని అన్నారు. వెంటనే వీరి షాప్ లపై లేబర్ ఆఫీసర్, ఫుడ్ ఇన్స్పెక్టర్, లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీలు చేసి అక్రమ వ్యాపారాలను గుర్తించి వాటిని మూసి వేయించి అక్రమ వ్యాపారస్తులకు శిక్షలు పడేలా చేయాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. లేనియెడల రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులను, కలుపుకొని ఆందోళనలు, పోరాటాలు, నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# లోక కళ్యాణార్థం శ్రీ రామ తారక నామ మహా మంత్ర జప కోటి యజ్ఞం

శంకరపట్నం, ఏప్రిల్ 12(జనం సాక్షి):లోక కళ్యాణార్థం శ్రీ రామ తారక నామ మహా మంత్ర జప కోటి యజ్ఞం కన్నుల పండుగ వలె అత్యంత భక్తిశ్రద్ధలతో ఆశ భక్తజనం హాజరై నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, కేశవపట్నం గ్రామంలో గల శ్రీ బ్రహ్మ విద్య ఆశ్రమంలో నిర్వహించిన జపకోటి యజ్ఞం కు వివిధ పీఠాలు శ్రీ నందగిరి స్వామీజీ, శ్రీ అచ్చితానంద స్వామీజీ శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై జపకోటి యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ యజ్ఞా కార్యక్రమంలో భాగంగా శ్రీ బ్రహ్మ విద్య ఆశ్రమ నిర్వాహకులు నిర్వహించిన కోటి జప్ఫా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యజ్ఞంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆ శేష భక్తజనం అత్యంత భక్తిశ్రద్ధలతో హాజరై యజ్ఞంలో పాల్గొని పీఠాధిపతులు ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గొడిశాల రాజ కొమురయ్య గౌడ్, సోమేశ్వర్ మనోహర్, వంగ సత్యనారాయణ, తో పాటు శ్రీ బ్రహ్మ విద్య ఆశ్రమం సభ్యులు, గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథనిలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

## స్వర్గీయ శ్రీపాద రావు వర్ధంతి సభ

## పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అభ్యర్థి వంశీ, ఎమ్మెల్యేలు



**రామగిరి, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటలకు స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి సభతో పాటు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంథని నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. మంథని లోని శివ కిరణ్ గార్డెన్స్ లో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమా వేశంలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో పాటు పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని శాసన సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంథని నియోజకవర్గ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొని విజయవంతం చేయాలని తిరుపతి యాదవ్ కోరారు.

# ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యువ సేన ఆధ్వర్యంలో వేసవికాలంలో బ్యాంకు, హాస్పిటల్ కి వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం, అంబలి, మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని శుక్రవారం కమాన్ పూర్ లో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ బి. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ చలి వేంద్రానికి ఫ్రిడ్జ్ ను తాటికొండ సుదర్శనం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందజేశారు. ప్రతి నిత్యం చలివేంద్రంలో మధ్యాహ్నం అంబలి పంపిణి చేస్తారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంగపెల్లి సతీష్, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్, మేడగొని విజయ్, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్, ఛత్రపతి యువసేన నాయకులు మల్యాల శేఖర్, నరేష్, జంగపెల్లి రవి, గోపు పార్వతాలు, శ్రీనివాస్, సంతోష్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తిని చాటి చెప్పడమే లక్ష్యం

## ముంబైలోని రాజగృహను సందర్శించిన జెడ్పి చైర్మన్



మంథని, (జనంసాక్షి) : అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అనేక త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని చాటి చెప్పడమే మా లక్ష్యం అని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ నుండి మహనీయుల స్ఫూర్తి దీక్షలో భాగంగా మహారాష్ట్ర రాష్ట్రం ముంబైలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నివాసమైన రాజగృహ సందర్శనకు బయలుదేరిన ఆయన రాజగృహ తోపాటు అంబేద్కర్ సమాధి (చైత్య భూమి) ని తగరం శంకర్ లాల్ తో సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది క్రితం మహనీయుల మాస ఉత్సవాల సందర్భంగా అనేకమంది మహనీయుల పుణ్యస్థలాలు జన్మస్థలాలు సందర్శించి వారి చరిత్రను తెలుసుకోవడం జరిగిందన్నారు మహనీయుల చరిత్ర తెలుసుకుంటేనే బాగుపడతామని ఆయన అన్నారు. ఇప్పటికే జ్యోతిరావు పూలే, కొమురం భీం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, చాకలి ఐలమ్మ లాంటి మహనీయుల జన్మస్థలాలు పుణ్యస్థలాలు సందర్శించామని వారి చరిత్రను నియోజకవర్గ ప్రజలకు చాటి చెప్పామన్నారు అయితే మహనీయుల చరిత్ర తెలుసుకోకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతామని బానిస బతుకులే దక్కుతాయని ఆయన అన్నారు.